సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,23 జనవరి 2024

తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక

టి.నరసాపురం,మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీకి బీసీలే వెన్నెముక అని తెలుగు దేశం పార్టీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. స్థానిక విజయలక్ష్మి థియేటర్ వద్ద జయహో బీసీ కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ రావుగౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీలు రాజకీయంగాఆర్థికంగా చైతన్యవంతులు కావాలి అన్నారు.బీసీలను జగన్మోహనరెడ్డి అన్ని విధాలా మోసగించారని విమర్శించారు.తెలుగు దేశం పార్టీ చట్టసభల్లో బీసీలకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించ నున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందిఅన్నారు.రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపిరాష్ట్ర కార్యదర్శులు జయవరపు శ్రీరామ్మూర్తిశీలం వెంకటేశ్వం్రావు,టిడిపి అధికార ప్రతినిధి శేషు, జోనుబోయిన సోంబాబు, కొండపల్లి రవి, ఆచంట అనిల్ కుమార్, తోట లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి రామ్మోహన్, ఆచంట సూర్యనారాయణ భీమవరపు జగన్మోహనరావు, బండి శ్రీనివాసరావు, బొంతు సత్యనారాయణ కొరివి వెంకటేశ్వరరావు కొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లాలో 16 లక్షల 24 వేల 416 మంది ఓటర్లు

- 7లక్షల 93వేల 897 మంది పురుష ఓటర్లు
- 8లక్షల 30 వేల 390 మంది మహిళా ఓటర్లు

ఏలూరు,మేజర్ న్యూస్ :ఏలూరు జిల్లాలో 16లక్షల24వేల416మంది ఓటర్లుగా నమోదయ్యారని జిల్లా వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేటులోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ-2024లో తుది ఓటర్ల జాబితా ప్రచురణపై పాత్రికేయుల సమావేశంలో వివరాలను కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూరుశాతం స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను అందించాలనే ఉద్దేశ్యంతో సిబ్బందితో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ-2024 లో తుది ఓటర్ల జాబితాను రూపొందించి విడుదల చేశామన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ-2024లో లక్షా93వేల870దరఖాస్తులు దాఖలు అయ్యాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించి తుది ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందన్నారు. వీటిలో 7 లక్షల 93 వేల 897 మంది పురుష ఓటర్ల కాగా, 8 లక్షల 30 వేల 390 మంది మహిళా ఓటర్లు, 129 మంది ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. గత ఓటర్ల సవరణ తరవాత ప్రస్తుత ఓటర్ల సవరణలో 35 వేల 794 మంది ఓటర్లు పెరిగారని కలెక్టర్ చెప్పారు.ఫారం-6 ద్వారా 95 వేల 943 దరఖాస్తులు అందగా, వాటిలో నిబంధనల మేరకు అర్హత కలిగిన 93 వేల 018 దరఖాస్తులు పరిష్కరించి,2925 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు. ఫారం- 7 ద్వారా 60 వేల 875 దరఖాస్తులు రాగా వాటిలో 57 వేల 224 దరఖాస్తులు పరిష్కరించామని, వీటిలో 27 వేల 347 మందిచనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించమని,21వేల904శాశ్వత వలసదారులు ,7973డూప్లికేట్, తదితర దరఖాస్తులు పరిష్కరించామన్నారు. 3651 దరఖాస్తులను తిరస్కరించామన్నారు.ఫారం-8ద్వారా 37052 దరఖాస్తులు అందగా వాటిలో 36 వేల 042 మంది దరఖాస్తుదారులు కోరినమార్పులను ఆమోదించమని, అనర్హత కలిగిన 1010 ధరకాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు. జీరో/ జంక్ కేరక్టర్ ద్వారా 1219 దరఖాస్తులు రాగా, 1085 పరిష్కరించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ-2024పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతీ బుధవారం సమావేశాలు ఏర్పాటుచేసి, వారి నుండి సమస్యలు తెలుసుకుని,వారినుని 29వేల949 ఫిర్యాదులు స్వీకరించామని వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు.సదరు సమావేశాల మినిట్స్‌ను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం వెబ్సైటులో పొందుపరచడంజరిగిందన్నారు. ప్రజలు తమఓటును ఏపోలింగ్ స్టేషన్‌లో ఉందొ సరిచూసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తిచేశారు.ఒకవేళవారిఓటు వివరాలను లేకపోతే కంగారు పడొద్దని, తమ గ్రామ/వార్డ్ సచివాలయంలోని పోలింగ్ బూత్

- తరువాయి 5లో..

నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రోడ్ల నిర్మాణం

జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆళ్లనాని, మేయర్ నూర్జహాన్, వైసీపీ నేత కారుమూరి

ఏలూరు, మేజర్‌న్యూస్: ఏలూరు నగరంలోని రోడ్లను నాణ్యతాప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఏలూరు నగరం 6వ డివిజన్ లో ఆర్ అండ్ బి నిధులు కోటి రూపాయలు వ్యయంతో చాటపర్రు రోడ్డు నుండి కైకలూరు రోడ్డు కలుపుతూ ఫిల్ హౌస్ పేట మీదగా పోవు రహదారిని నిర్మాణానికి నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, వైసిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు నిధులు కేటాయించడం జరిగిందని, వాటిని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి, అవసరమైన రోడ్లకు మరమత్తులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి రహదారులను నూతనంగా నిర్మిస్తున్నారని, రాకపోకలు సాగించేందుకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా రోడ్లు నిర్మించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నదన్నారు. పట్టణాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ఆరవ డివిజన్లో ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానిపై కార్పొరేటర్లు సుంకర చంద్రశేఖర్, పిల్లంగోళ్ళ శ్రీదేవిలుపూలవర్షంకురిపించిఅభిమానాన్ని చాటుకున్నారు. రహదారులను నిబంధనకు అనుగుణంగా పారదర్శకంగా నిర్మించాలని అధికారులను ఎమ్మెల్యే నాని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇడా చైర్మన్, వైసిపి నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవిలు, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్ గుర్నాథ్, మాజీ కార్పొరేటర్లు పాలడుగు మురళి శ్యామ్, లంకలపల్లి వెంకట గణేష్, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, ఆర్ అండ్ బి, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేతవరంలో ముగ్గురు బిఎల్ఓల సస్పెన్షన్

ఏలూరు, మేజర్ న్యూస్:విధులలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు బూత్ లెవెల్ ఆఫీసర్లను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సస్పెండ్ చేశారు.జంగారెడ్డిగూడెం మండలం కేతవరంలో మూడు పోలింగ్ బూత్ ల పరిధిలో వివిధ కారణాల చేత 27 మంది మృతి చెందారు.మృతి చెందిన వారి వివరాలు తొలగించని బూత్ లెవెల్ అధికారులుపూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు.గ్రామస్తుల ఫిర్యాదు పై విచారణ జరిపి విధులలో నిర్లక్ష్యం వహించిన వీఆర్వో వీఆర్ఏ వెల్ఫేర్ అసిస్టెంట్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్. కాగా ఈ నిర్లక్ష్యంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కూడా ఉన్నట్లు సమాచారం.అయితే కేతవరం సెక్రటరీ సస్పెండ్ కాకుండా జంగారెడ్డిగూడెం మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఓటర్ల జాబితా తయారీలో నిర్లక్ష్యం చేసిన ఎంతటి వారినైనా సరే సస్పెండ్ చేస్తామని, ఇంకా ఎవరి పైన అయినా ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సోమవారం సాయంత్రం పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో 14,61,338 మంది ఓటర్లు

- పురుషులు 7,16,956, మహిళా ఓటర్లు 7,44,308
- తుది జాబితా వెల్లడించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం,మేజర్‌న్యూస్ :పశ్చిమగోదావరి జిల్లాలో తుది ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతోసమావేశమై జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను వారికి వివరించివిడుదలచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోమొత్తం14,61,338ఓటర్లనివీరిలో పురుషులు7,16,956, మహిళాఓటర్లు 7,44,308, ట్రాన్సుజండర్స్ 74గా తెలిపారు.జిల్లాలోఓటర్ల"ప్రత్యేకసంక్షిప్త సవరణ2024" కార్యక్రమములో భాగంగా 01.01.2024 తేదీని ప్రాతిపదికగా తీసుకోని ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు వివరించారు. తుది జాబితాను కలెక్టర్ కార్యాలయము, భీమవరం,అన్ని నియోజకవర్గాలలోని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కార్యాలయాల్లోను, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కార్యాలయాల్లోను,జిల్లాలోని 7 నియోజక వర్గములలోని అన్ని పోలింగ్ స్టేషన్‌ల యందు అందుబాటులో ఉంచామని కలెక్టర్ పేర్కొన్నారు. తుది జాబితా అనుసరించి ఆచంట నియోజకవర్గంలో 88,319(పురుషులు), 90348(మహిళలు) 1(థర్డ్ జండర్) మొత్తం ఓటర్లు 1,78,668 సర్వీస్ ఓటర్లు 87 పాలకొల్లు నియోజకవర్గం95,079(పురుషులు),98,293(మహిళలు),7(థర్డ్ జండర్),మొత్తం ఓటర్లు1,93,379, సర్వీస్ ఓటర్లు 7నర్సాపురం 83,745(పురుషులు),84,442 (మహిళలు), మొత్తంఓటర్లు 1,68,187,సర్వీస్‌ఓటర్లు72 భీమవరం నియోజకవర్గం1,22,228 (పురుషులు),1,29,023(మహిళలు), 50(థర్డ్ జండర్),మొత్తంఓటర్లు2,51,302, సర్వీస్‌ఓటర్లు 83 ఉండి నియోజకవర్గం 1,09,414(పురుషులు), 1,13,583(మహిళలు) 2(థర్డ్ జండర్), మొత్తం ఓటర్లు 2,22,999, 102 సర్వీస్ ఓటర్లు తణుకు నియోజకవర్గం 1,13,780(పురుషులు),1,19,296(మహిళలు), 6(థర్డ్ జండర్), మొత్తం ఓటర్లు2,33,082, సర్వీస్‌ఓటర్లు 96 తాడేపల్లిగూడెం నియోజకవర్గం 1,04,391 (పురుషులు), 1,09,323(మహిళలు), 8 (థర్డ్ జండర్), మొత్తం ఓటర్లు 2,13,722, సర్వీస్ ఓటర్లు 327ని కలెక్టర్ వివరించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని దివ్యాంగుల ఓటర్ల నమోదు చేయడమైనది. మొత్తం జిల్లాలో 20132 దివ్యాగ ఓటర్లను నమోదు చేయడమైనది. ఎవరైతే అట్టడుగులు వర్గాలు ఓటింగ్ ప్రక్రియకు దూరముగా ఉంటారో, అనగా 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు మొదలు వారిని అందరిని పూర్తిగా ఓటర్లుగా నమోదు చేయుటకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. యువ ఓటర్లను అనగా 17-18 సంవత్సరాలు (ప్రాస్పెక్ట్ ఓటర్లు) మరియు యువ ఓటర్లు (18-19 సంవత్సరాలు)ను ఓటర్లుగా చేర్చుటకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టి 31819 యువ ఓటర్లను చేర్చామని కలెక్టర్ తెలిపారు. తుది జాబితాను ప్రచురణ

- తరువాయి 5లో..

అంగన్‌వాడీల అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

ఏలూరు,మేజర్ న్యూస్ :జగనన్నకు చెబుదాం అంటూ విజయవాడ వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కరెక్షత్వంగా వ్యవహరించడాని,అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఏలూరులో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం ఎల్) ఎమ్మెల్యే డెమోక్రసీ, కాంగ్రెస్, జనసేన, తెలుగుదేశం రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏలూరు ఫైర్ స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఏలూరు జిల్లా మన్నవ కృష్ణ చైతన్య,సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి, న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు వెంకటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, జనసేన నగర అధ్యక్షులు కాశీ నరేష్, తెలుగుదేశం ఏలూరు ఇన్చార్జి బడేటి రాధాకృష్ణ చంటి తదితరులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబట్టుకోలేనందుని గత నలభై రోజులు పైగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెబాట పట్టారన్నారు. మాట తప్పను మడమ తిప్పను అనే ముఖ్యమంత్రి అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన మాట తప్పడని విమర్శించారు. ఇచ్చిన హామీ అమలు చేయమంటే అంగన్వాడీల ఉద్యమం పట్ల నిర్బంధం ప్రయోగించి కర్కశంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద గంటపాటు తిరగకుండా అంగన్వాడీలు వివిధ పార్టీ ప్రజా సంఘాలు, కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పటికే విజయవాడ నుండి అరెస్టు చేసి తీసుకొస్తున్న అంగన్వాడీ కార్యకర్తల బస్సును అడ్డగించి వారిని బయటకు దింపారు. ధర్నా అనంతరం ఏలూరు టూ టౌన్, 3 టౌన్ పోలీస్ స్టేషన్లు, ఏలూరు కొత్త బస్టాండ్ లో నిర్బంధించిన అంగన్వాడీ కార్యకర్తలను ఆందోళన చేసి బయటకు రప్పించారు. కొంతమంది అంగనవాడి కార్యకర్తలను ఏలూరు సమీపంలో గల పెదవేగి పోలీసు శిక్షణ కేంద్రంవద్దకుతీసుకువెళ్లారు.అంగన్వాడీకార్యకర్తలను, వామపక్షాల, కార్మిక సంఘాల నాయకులు పరామర్శ చేయడానికి పెదవేగిలోని పోలీసు శిక్షణ కేంద్రం వద్దకు చేరుకోగా సిబ్బంది నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించారు.విజయవాడ నిరవధిక నిరాహార దీక్షలో పాల్గొన్న కారం వెంకట రామలక్ష్మి ఏలూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆవిడను పార్టీనాయకులుపరామర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, ప్రజా సంఘాల నాయకులు పి.రామకృష్ణ కే శ్రీనివాస్ ఏ.శ్యామల రాణి,కే లెనిన్ ,కాకినానినాయకత్వం వహించారు.

దేశ ప్రగతి తరగతి గది నుండే ప్రారంభం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ

భీమవరం,మేజర్‌న్యూస్ :స్థానిక ఏఆర్‌కెఆర్ మున్సిపల్ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిపి ముఖ్యఅతిథిగా జిల్లాపరిషత్‌చైర్మన్ గంటా పద్మశ్రీ పాల్గొన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్ హై స్కూల్స్ లో చదువుతున్న సుమారు 13,500 మంది విద్యార్థులకు విజయకేతనం పేరుతో ముద్రించబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యతోనే ప్రగతి అని నమ్మి కొట్లాది రూపాయలు విద్యకొరకుఖర్చుచేయడం జరుగుతుం దన్నారు.తరగతి గదిలో మంచి విద్యను అందిస్తే భవిష్యత్తులో వారి ద్వారా దేశం ప్రగతి,ఆర్థికఅభివృద్ధి చెందుతుందనేది మన ముఖ్యమంత్రి ప్రగాఢ విశ్వాసం అన్నారు.పరీక్షలను దృష్టిలో ఉంచుకొని సెల్ ఫోన్లు, టివిలు వంటి మాధ్యమాలతో దూరంగాఉండిఏకాగ్రతతో చదవాలని అన్నారు.పదో తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించి నాకు బహుమతిగా ఇవ్వాలని సభా ముఖంగా ఉమ్మడి జిల్లాల విద్యార్థులను ఆమె కోరారు. స్టడీ మెటీరియల్‌పై వారం, పరీక్షలను నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలోఉమ్మడిజిల్లాజడ్పీ సీఈవో కె.ఎస్.ఎస్ సుబ్బారావు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు జిల్లా డిఈఓలు ఆర్ వెంకటరమణ,పి.శ్యాంసుందర్,భీమవరం జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు మాట్లాడుతూ చదువుకోవడం వలన ప్రయోజనాలు, స్టడీ మెటీరియల్ ఉపయోగాలు,తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, జిల్లా పరిషత్తు సిఇవో కె.యస్.యస్ సుబ్బారావు, పశ్చిమగోదావరి జిల్లా డీఈవో ఆర్ వెంకట రమణ, ఏలూరు జిల్లా డీఈవో పి.శ్యామ్ సుందర్, డిఎల్డివో ఏవి అప్పారావు, డివైఇవో డి శ్రీరామ్, యంపిడివో కె వెంకట లక్ష్మి, జెడ్పీటీసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, వి వెంకటరాజు (ఆకివీడు), పి.సోమేశ్వరరావు (కాళ్ళ), ఆకివీడు యంపిపి కె జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఏ వివి సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి సుగుణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర వీధి రామాలయంలో మహోత్సవం

నర్సాపురం,మేజర్‌న్యూస్:అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం పురస్కరించుకుని 7 వవార్డులోని కుమ్మరి వీధి రామాలయంలో దీపాలంకరణఅంగరంగ వైభవంగానిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ యువనాయకులు కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం రామాలయంలో ప్రసాద వితరణతో పాటు మెయిన్ రోడ్‌లోని వ్యాపారస్తులందరికీ నాయుడుస్వహస్తాలతోలడ్డుప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అయోధ్య కరసేవకులకు అభినందనలు

నూజివీడు,మేజర్‌న్యూస్: రామ భక్తుల సహనం, సామర్థ్యంతో 500 సంవత్సరాల పోరాటం ఫలించిందని, నూజివీడు నుండి న్యూయార్క్ వరకు అంతా రామమయం అయిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. నూజివీడు హనుమాన్ సేన ఆధ్వర్యంలో తపన ఫౌండేషన్ సహకారంతోఅయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం బిఏఆర్ కాలేజీ ప్రాంగణం వద్ద ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ హాజరయ్యారు. బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య కరసేవలో పాల్గొన్న నూజివీడుకి చెందిన కరసేవకులు అవారపు సత్యనారాయణ, కలపాల రామారావు, వెలివెల శోభనాచలం, సుంకర శ్రీనివాస రావు లను గారపాటి చౌదరి, అనంత శ్రీరామ్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.కరసేవకులకు గారపాటి చౌదరి పాదాభివందనం చేశారు.బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎల్ఈడి స్క్రీన్ లో వీక్షించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో గారపాటిచౌదరిమాట్లాడుతూ 500 సంవత్సరాల పోరాటం ఫలించిందని,అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ చూసే భాగ్యం లభించడం మన అందరి అదృష్టం అన్నారు. ఇంత కాలం అయోధ్య ఆలయంలో శ్రీరాముడు లేకపోయినా రామ భక్తుల హృదయాల్లో ఆయన కొలువై ఉన్నారని అన్నారు. సినీ గేయ రచయిత అనంద శ్రీరామ్ శ్రీరాముని పై పాటలు పాడి రామ భక్తుల్లో అలరించారు. పెద్ద సంఖ్యలో రామభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించి, అనంతరం నిర్వహించిన భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

అంతకుముందు రాజ గోపాల స్వామి గుడి నుండి డిఆర్ఏ కాలేజీ వరకు స్వామివారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శోడిశెట్టి పవన్ సూర్య, దోశేపాటి భాస్కర్ రావు, పి. కిషోర్, బిజెపి నూజివీడు నియోజకవర్గం జిఆర్‌కె రంగారావు, ముత్యాల కామేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన కోస్తా ఆంధ్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా 'చాగంటి'

- నాదెండ్లకు కృతజ్ఞతలు తెలిపిన 'మురళీ కృష్ణ'

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్: జనసేన పార్టీ ఎన్నికల కోస్తా ఆంధ్ర కమిటీ చైర్మన్‌గా ఆపార్టీరాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణను నియమించారు. సోమవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌ను కలిసిమురళికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పలువురు జనసేన నాయకులు ఉన్నారు.

వనంపల్లి బ్రాహ్మణ రామాలయంలో ప్రత్యేక పూజలు

పెనుమంట్ర, మేజర్ న్యూస్: అయోధ్యలో రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వనంపల్లి బ్రాహ్మణ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21వ తేదీ ఆదివారం మధ్యహ్నం 12 గంటల నుండి 22వ తేదీ మధ్యహ్నం ఒంటి గంట వరకు శ్రీరామ తారక మంత్ర ఏకాహము, హనుమాన్ చాలీసా పారాయణ ,పంచ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తోలేటి సత్య సూర్య నారాయణ కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. అయోధ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ పారాయణల్లో అయోధ్య అక్షింతల పంపిణీ కన్వీనర్ జక్కం చినబాబు, పంచగ్రామ బ్రాహ్మణ పెద్దలు, సత్తి వెంకట రెడ్డి కుటుంబ సభ్యులు, నార్కెడమిల్లి కుటుంబ సభ్యులు, తోలేటి రాంబాబు కుటుంబ సభ్యులు, ప్రహరాజు గౌరీ శంకర్ కుటుంబ సభ్యులు ,పంచాగ్రామాల రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు

నూతన సర్పంచ్‌కు వైసీపీ ఇంచార్జ్ గుడాల గోపి అభినందన

పాలకొల్లు,మేజరన్యూస్: మండలం వెలివిలి గ్రామంలో కందుల వెంకటేశ్వరావు సర్పంచ్ చేప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగింది, సర్పంచ్ గా పనిచేసిన కెల్లా సింహాచలం రెండున్నర సంవత్సరాలుతో ఉప సర్పంచ్‌గా పనిచేసిన వెంకటేశ్వరరావుకు సర్పంచ్ బాధ్యతలు అప్పగించారు, పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అభినందించారు, ఈ కార్యక్రమంలో
పార్టీ ప్రెసిడెంట్ గూడూరి వెంకట నరసింహరావు మన్నే కోటేశ్వరరావు గుమ్మపు వర ప్రసాద్ , గంగూలీ సత్తిబాబు బోడపాటి వెంకటనారాయణ, కందుల నాగేశ్వరరావు, వింతనాల నరసింహారావు వెంకటేష్ తదితరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం -స్పందనలో 197అర్జీలు

- వినతులకు సకాలంలో పరిష్కారం : జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్ న్యూస్ :జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, పివో ఐటిడిఏ సూర్యతేజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు,ఆర్డిఓ ఎన్ఎస్‌కె ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణలతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో 197 అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. స్పందనలో అందిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా రీఓపెనింగ్ లేకుండా అర్జీలు పరిష్కరించాలన్నారు. అందిన అర్జీల్లో ఏలూరుకు చెందిన వెంకటరామకృష్ణ తన కుమారుడి ఆధార్ కార్డు మంజూరు నిమిత్తం ఎంపిడిఓ వారి లాగిల్ నందు పెండింగ్ లో ఉందని ఆధార్ కార్డు ఇప్పించమని ధరఖాస్తు అందజేశారు. ఐఎస్ జగన్నాధపురంకు చెందిన సింహాచలం తన భూమిలోకి ఇద్దరు వ్యక్తులు ఆక్రమించి మమ్ములను పొలంలోకి రానివ్వకుండా భయపెడు తున్నారని సర్వేచేయించి తమ పొలాన్ని ఇప్పించ వలసిందిగా అర్జీ అందజేశారు. కామవరపుకోటకు చెందిన మల్లిఖార్జునరావు తమ భూమికి ఆన్‌లైన్ నందు తహశీల్దార్ డిజిటల్ సంతకం చేయించగలరని అర్జీ అందజేశారు. చిగురుకోటకు చెందిన గణేశ్వరరావు తమ గ్రామానికి రుద్రవరం పంటకాలువ ఆధారం అని చెరువు ఆక్రమణకు గురికావడం వల్ల సాగునీరు,తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని పంటకాలువ ఆక్రమణలు తొలగించి పంటకాలువను పునరుద్ధరించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో మీడియాపై పోలీసుల దమనకాండ

ఏపీడబ్ల్యూజేఎఫ్ ఖండన

ఏలూరు, మేజర్ న్యూస్ : ఆదివారం అర్ధరాత్రి విజయవాడ ధర్నా చౌక్ లోఆందోళన చేస్తున్న అంగన్వాడి వర్కర్స్ పై పోలీసులు దౌర్జన్యంగా విరుచుకుపడి అరెస్టు చేస్తున్న సందర్భంగా వార్తల కవరేజ్ కి వెళ్ళిన విలేకరులు, ఫోటోగ్రాఫర్లపై విజయవాడ డిసిపి విశాల్ గున్ని నాయకత్వంలో పోలీసులు పెద్ద ఎత్తున దౌర్జన్యానికి పాల్పడడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా అధ్యక్షుడు ఎస్‌డి జాబీర్,కార్యదర్శి హరీష్,ఉపాధ్యక్షుడుకె.సోమ శేఖర్ ,రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర రావు సోమవారంఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ చరిత్రలో విలేకరులపై ఇంత పెద్ద ఎత్తున పోలీసులు దౌర్జన్యానికి పాల్పడడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారని వారు పేర్కొంటున్నారు. ఫోటోగ్రాఫర్లను పోలీస్ వ్యాన్లెక్కించి అరెస్టు చేసి తీసుకుపోబోయారని ఫోటోగ్రాఫర్లు ప్రతిఘటించడంతో వారిని విడిచిపెట్టారని తెలిపారు. ప్రజాశక్తి ఫోటోగ్రాఫర్ రామును అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారని,మరో ప్రజాశక్తి ఫోటోగ్రాఫర్ రమణ పట్ల దౌర్జన్యంగా వ్యవహరించారని నిరసన తెలిపారు.

మీడియాపై దౌర్జన్యానికి పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు తెలిపారు. జిల్లా అధ్యక్షుడుతో పాటు బి విజయకుమార్, మిల్టన్ ప్రతాప్, సత్యనారాయణ, శ్రీనివాసరావు,కళ్యాణ్,సిహెచ్ ప్రతాప్, దాసు, జయరాం, సోమేశ్వరరావు, మ్యాచుస్ సజ్జి, మౌనిక, సతీష్, తదితరనాయకులు కోరారు.

నూజివీడు ప్రజల దాహార్తిని తీర్చడం కోసం తపన ఫౌండేషన్ మంచినీటి ట్యాంకర్ వితరణ

నూజివీడు,మేజర్ న్యూస్ : నూజివీడు పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాలను వినియోగించుకునేందుకు తపన ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన నూతన వాటర్ ట్యాంకర్‌ను తపనఫౌండేషన్ వ్యవ స్థాపకులు,బిజెపిరాష్ట్రప్రధానకార్యదర్శిగారపాటి సీతారామాంజనేయ ప్రారంభించారు. నూజివీడులోని డిఏఆర్ కాలేజీ ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమంలో తపన ఫౌండేషన్ నూతన ట్యాంకర్ ను గార్పడి చౌదరి ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ జరిగే రోజున నూజివీడు పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాలకు తపన ఫౌండేషన్ ద్వారా మంచినీటి ట్యాంకర్ ను అందించడం ఆనందంగా ఉందని, త్రాగునీటి సమస్య ఉన్నవారు తమ తపన ఫౌండేషన్‌వాటర్‌ట్యాంకర్‌నుఉచితంగా ఉపయోగించు కోవచ్చని అన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 20కి పైగా ఉచిత మంచినీటి టాంకర్లు సేవలు అందిస్తున్నాయి అని గారపాటి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ జిఆర్‌కే రంగారావు,ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ , నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు ముత్యాల కామేష్, నూజివీడు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి చంటి , హైకోర్టు న్యాయవాది సింగపూర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లాలో 16 లక్షల 24 వేల 416 మంది ఓటర్లు

4పేజి తరువాయి

స్థాయి అధికారిని కలిసి వివరాలు తెలియజేస్తే, వారి ఓటు ఎక్కడ ఉన్నది వారు తెలియజేస్తారన్నారు. జిల్లాలో 1743 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ పోలింగ్ బూత్లోని తాగునీరు, విద్యుత్, విభిన్న ప్రతిభావంతులకు ర్యాంపులు, టాయిలెట్, ఫర్నిచర్ వంటి కనీస ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలోని అంతర జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దుల వద్ద 7చెక్ పోస్టు ఏర్పాటు చేసి మద్యం, నగదు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని, సదరు చెక్ పోస్టుల సంఖ్యను 14కు పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యత, వినియోగంపై ప్రజలకు విస్తృతఅవగాహనకలిగించేందుకుచర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలోజిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,జిల్లా రెవిన్యూ అధికారిఎం. వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, ఆర్డీఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి,స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్‌లు సత్య నారాయణ,గీతాంజలి,ప్రభృతులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో 14,61,338 మంది ఓటర్లు

4పేజి తరువాయి

అనంతరం కూడా ఏదైనా క్లెయిమ్స్, అభ్యంతరాలు ఉన్న ఎడల దాఖలు చేసుకోనవచ్చని అట్టి వాటిని విచారించి నిబంధనలు ప్రకారం తగు చర్యలుతీసుకొంటామని ఎవరైనా ఉద్దేశ్య పూర్వకంగా గాని, తప్పుడుసమాచారం ద్వారాక్లెయిమ్స్,అభ్యంతరములు దాఖలు చేసిన ఎడల అట్టి వారిపై ప్రజా పాతినిధ్య చట్టం"నిభందనలు ప్రకారం చర్యలుతీసుకోనబడతాయనికలెక్టర్ వివరించారు .సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, ఎలక్షన్‌సెక్షన్‌సూపరింటెండెంట్‌వై.దుర్గాకిషోర్,డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసిరావు,వివిధరాజకీయపార్టీలప్రతినిధులు కామన నాగేశ్వరరావు వైఎస్ఆర్సిపి, మరపట్ల శ్యాంబాబు టిడిపి, కోమటి రవికుమార్ బిజెపి, తమలంపూడి వంశీ శ్రీనివాసరెడ్డి కాంగ్రెసు, బి.బలరామ్ సిపియం, తదితరులు పాల్గొన్నారు.

క్షీరా రామలింగేశ్వర దేవస్థానం నందు రాముని ప్రతిరూపంతో ముగ్గులు

పాలకొల్లు,మేజర్‌న్యూస్: శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో అయోధ్యరాముని స్మరించు కుంటూ ముగ్గులతో ఆయన ప్రతిరూపాన్ని వేశారు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ట్రస్టీలు దగ్గరుండి పర్యవేక్షించారు, అనేకమంది చూడడానికి విచ్చేశారు,

26న పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఏలూరు రాక

ఏలూరు,మేజర్ న్యూస్ :ఈ నెల 26వ తేదీన పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఏలూరులో పర్యటిస్తారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు తెలిపారు సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో ఆంధ్ర రత్న భవనంలో జరిగిన షర్మిల ప్రమాణ స్వీకారానికి జిల్లా నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ మాజీ కాంగ్రెస్ నాయకులు ఆలపాటి నరసింహామూర్తి షర్మిల సమక్షంలో తిరిగి కాంగ్రెస్లో చేరి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానడం సంతోషకరమైన విషయం అన్నారు. ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నగర సిటీ జనరల్ కార్యదర్శి ప్రతాప బాల వెంకట సుబ్రహ్మణ్యం, జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ గౌడు రంగబాబు, రాష్ట్ర నాయకులు గణపతిరాజు, నగర్ కాంగ్రెస్ కార్యదర్శి కేసు మూర్తి కార్యాలయ కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో చురుగ్గా కొనసాగుతున్న కుల గనన

నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19 నుండి 28 వరకు నిర్వహించ తలపెట్టిన కులగన నర్సాపురం మండలంలో చురుగ్గా కొనసాగుతుంది. సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నప్పటికీ, తెల్లవారుజామున, రాత్రి సమయంలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. నరసాపురం మండలంలోని 28 పంచాయతీలను384 క్లస్టర్లుగా విభజించి217 మంది సచివాలయ సిబ్బందిని అధికారులు గా నియమించారు. 22 మంది మండల స్థాయి అధికారులను సూపర్వైజర్లు గానియమించారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఆధారంగా, గతంలో అధికారులు ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రాలను పరిగణలోకి తీసుకొని సర్వే చేపడుతున్నట్లు ఎంపీడీవో వీకే వీరభద్రరావు తెలిపారు. ఇప్పటివరకు 25% పూర్తయినట్టు ఆయన తెలిపారు. జూనియర్ లైన్మెన్ లు మినహా మిగిలిన సచివాలయ సిబ్బంది అంతా సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ విధులకు ఆటంకం కలగకుండా ఆ సిబ్బందిని కూడా సర్వేకు ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా సర్వే పూర్తి చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని ఎంపీడీవో తెలిపారు.

అంగన్వాడీల అరెస్టుకు నిరసన

నర్సాపురం,మేజర్‌న్యూస్ : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో విజయవాడ వెళ్తున్న అంగన్ వాడీలను పోలీసులు రైల్వే స్టేషన్,బస్టాండ్ లలో అరెస్టు చేయడం,నిర్బంధించడం దారుణమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు అన్నారు. పోలీసుల చర్యలను నిరసిస్తూ స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద సోమవారంప్రజాసంఘాల ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ అంగన్ వాడీల సమస్యలను పరిష్కారం చేయలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. అనేక సేవలు అందిస్తున్న అంగన్ వాడీల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పొగాకు పూర్ణ ,పొన్నాడ రాము,పొగాకు నారాయణ రావు,నోముల కొండ,నరేష్,కడలి రవి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో అంగన్వాడీ కార్యకర్తలా.....?

- ప్రభుత్వంపై చిన్నం రామకోటయ్య ధ్వజం

నూజివీడు, మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాట పట్టిన అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌తో ఇతర ప్రాంతాలకు తరలించడం దుర్మార్గమని మాజీ శాసన సభ్యులు డాక్టర్ చిన్నం రామ కోటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం 40 రోజుల నుండి అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పరిష్కరించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా యస్మాప్రయోగిస్తాం, విధులు నుండి తొలగిస్తామని హెచ్చరించడం దారుణమన్నారు. నిరవధిక సమ్మెలో పాల్గొని ఆందోళన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను విధుల నుండి తొలగిస్తున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని చిన్నం రామకోటయ్య కోరారు.

జనసేనపార్టీని అణగదొక్కాలని చూస్తున్న కామినేని

- జనసేన సమన్వయకర్త బివి రావు

కైకలూరు,మేజర్‌న్యూస్: కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త సిఏ బీవీరావుపార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీరావు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటించినప్పటి నుంచి నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు తో కలిసి జనసేన పార్టీని సమన్వయంతో నడుపుతూ ముందుకు తీసుకు వెళుతున్నాం అని తెలిపారు.. పొత్తు ప్రకటించిన తర్వాత తెలుగుదేశం పార్టీతో జరిగిన ఆత్మీయసమావేశంలో నియోజకవర్గంలో ఇరు పార్టీల ఉమ్మడి కార్యాచరణపై చర్చించడం జరిగిందని తెలియ జేశారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం పర్యవేక్షకులు మెంటే పార్థసారథి ,మాజీ ఎంపీ మాగంటి బాబు ,మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, కొడాలి వినోద్ , బీసీ నాయకులు వీరమల్లు నరసింహా రావుతో కలిసి ఇరుపార్టీల కార్యక్రమాలను పార్టీఆదేశాలనుసారంసమన్వయపరచడం జరగుతుం దని అన్నారు. అయితే గత కొద్ది రోజుల నుండి 2014లో బిజెపి పార్టీ తరఫున జనసేన, తెలుగుదేశం పార్టీతో మద్దతుతో గెలిచిన కామినేని శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, జనసేన కార్యకర్తలను తీవ్రమైన అయోమయానికి,ఆందోళనకిగురిచేసిఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఆయనవ్యక్తిగతంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశాలకు తన వ్యక్తిగత కార్యదర్శితో జనసేనపార్టీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఫోన్ చేయించి సమావేశానికి హాజరుకావాలని,ఇదిజనసేన - తెలుగుదేశం ఉమ్మడి సమావేశమనిమభ్యపెడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా 2014లో శ్రీనివాస్ కేవలం అప్పుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ..చంద్రబాబు నాయుడు అండతో మాత్రమే గెలిచారని , ఆయన వ్యక్తిగత క్యాడర్ తో కాదని స్పష్టం చేశారు. 2019లో ఆయన ఇంకా తన జీవితంలో వయోభారం కారణంగా ప్రత్యక్ష రాజకీయాలలో పోటీ చేయనని, బిజెపి పార్టీ లో కొనసాగుతూ 2019 లో పోటీ చేసిన అభ్యర్థికి కేవలం 1430 ఓట్లు మాత్రమే రాబట్ట కలిగారని దీన్ని బట్టి చూస్తే కామినేని వ్యక్తిగత కేడర్ 1400. ఓట్లు కూడా లేదని స్పష్టం చేశారు. 2019లో అలా చెప్పిన కామినేని శ్రీనివాస్ ఇప్పుడు ఇరు పార్టీల జెండాఎజెండా మోస్తున్న నాయకుల, కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తూ ఏ పార్టీ లో చేరకుండా ఏ పార్టీ లో చేరే దమ్ము లేకుండా రెండు పార్టీలను హైజాగ్ చేయాలని ఒక కుట్రపూరిత ఆలోచన చేస్తున్నారని వెల్లడించారు. గత 10 సంవత్సరాలుగా జనసేన పార్టీ జెండా జెండాను మోస్తూ జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తూ 2019లో జనసేన పార్టీ తరఫున అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి ఆ తర్వాత నుంచి కూడా హై కమాండ్ ఆదేశాలను అనుసరిస్తూ అన్ని కార్యక్రమాలను చేస్తూ ఇప్పుడు జనసేన తెలుగుదేశం సమన్వయకర్తగా నియమించబడిన తర్వాత తెలుగుదేశం పార్టీతో సమన్వయ పరుస్తూ జనసేన పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకు వెళు న్నానని వివరించారు.

ఇది నియోజక వర్గ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలుసని బీవీ రావు స్పష్టం చేశారు. జనసేన జన బేరి పాదయాత్ర ను నియోజవర్గంలోని గ్రామాలలో నిర్వహిస్తూ రెండు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్తున్నానని బివి రావు ధీమా వ్యక్తం చేశారు. రేపు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ వారు అన్న క్యాంటీన్ ను కైకలూరులో నిర్వహిస్తున్నట్లు ఆ కార్యక్రమానికి జనసేన పార్టీ సమన్వయకర్తగాఆహ్వానించారని,జనసేన నాయకులను కార్యకర్త లను హాజరు కావాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఆ కార్యక్రమాన్ని ఇరు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. రేపు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమం కేవలం కామినేని శ్రీనివాస్ వ్యక్తిగతంగా ఇరు పార్టీలకి సంబంధం లేకుండా నిర్వహిస్తున్నట్లు దానికి నిజమైన తెలుగుదేశం జనసేన నాయకులు గానీ కార్యకర్తలు గానీ హాజరు కావలసిన అవసరం లేదని తెలియ జేశారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆశిస్తే నియోజకవర్గ ప్రజల అండ దండలతో 2024లో జనసేన జెండానుకైకలూరునియోజకవర్గంలో ఎగరవేయ డానికి సిద్ధంగా ఉన్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్పందన దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలి

- అధికారులకు డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి ఆదేశం

భీమవరం,మేజర్ న్యూస్ : స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి , డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియార్డీఏ పి.డి యన్ వియస్ ప్రసాద్ యాదవ్ లు కలసి ఫిర్యాదుదారుల నుండి సోమవారం ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీఓపెన్ అవ్వని విధంగా ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా 146 ఫిర్యాదులు స్వీకరించడం జరిగినది వాటిలో వచ్చిన ఫిర్యాదులు కొన్ని విధంగా ఉన్నాయి. ఏ తానేటి బాబూరావు పెనుగొండ మండలం వెంకట్రామపురం గ్రామ నివాసి. నా పంట భూమి కౌలుకి ఇచ్చాను వాళ్ళు కౌలు డబ్బులు ఇచ్చుటలేదని ఆ భూమి మాదే అంటున్నారు. విచారణ చేసి నాకు న్యాయం చేయాలని కోరారు. ఏ పులగం సురేష్ బాబు భీమవరం మండలం ఆనాకోడేరు గ్రామ నివాసి. ప్రభుత్వ స్థలంలో అనాధికారికంగా ఉప్పునీటి బోరును వేశారు. విచారణ చేసి తొలగించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ బందేల లాజరు కాళ్ళ మండలం యస్ సి బోసు కాలనీ నివాసి. మా తండ్రికి మాజీ సైనిక కోటాలో పంట భూమి ఇచ్చారు. ఆ భూమికి పట్టా, పట్టాదారు పాసు బుక్కు ఇప్పించాలని కోరారు. ఏ రేవు రమాదేవి తాడేపల్లిగూడెం పట్టణ నివాసి. ఏరియా ప్రభుత్వ హాస్పిటలో కాంట్రాక్టు పద్ధతిలో స్టాపు నర్స్‌గా పనిచేస్తున్నాను. 3 నెలలుగా జీతాలు లేవు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని జీతాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియార్డీఏ అధికారి యన్ వియస్ ప్రసాద యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ అప్పిలేటు మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య బాల రాముడి ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు

ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్: అయోధ్యలో బాల రాముడి మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన ఆగిరిపల్లి కోదండ రామాలయంలో వేదాంత శేషుబాబు, అనంత కృష్ణ తదితర ఆలయ అర్చకస్వాముల వేదమంత్రోచ్ఛారణ డుమ సీతా రాముల పంచామృత అభిషేకాలు, విశేష అర్చన, పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సహస్రదీపోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. వైఖానస సాంప్రదాయ పద్ధతిలో సీతారామ ఉత్సవ మూర్తులకు విశేష పూజలు,దేశ శ్రేయస్సు ను కాంక్షిస్తూ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుతూ మూల మంత్ర హోమాది క్రతువులు స్వామివారి శాంతి కళ్యాణం నిర్వహించారు. శ్రీరామశోభా యాత్రరామనామనామస్మరంతో వీధులుమారు మోగాయి. ఈకార్యక్రమంలో యండూరు ప్రణీత్ దంపతులు,దూప కుంట ప్రసాద్‌దంపతులు, ఆంధ్రప్రభ రిపోర్టర్ నంజం రామకృష్ణ దంపతు లు, వలివేటి శ్రీధర్ దంపతులు మడుపల్లి సోదరుల దంపతులు తదితరపూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

జీలుగుమిల్లి సీఐగా టి క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరణ

జీలుగుమిల్లి,మేజర్న్యూస్:సాధారణ బదిలీలో భాగంగా జీలుగుమిల్లి సీఐగా టి.క్రాంతికుమార్ నియమితులయ్యారు సోమవారం జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయంలో సిఐగా ఆయన బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ఉండే పరిస్థితులపై తనకు పూర్తి అవగాహన ఉన్నదని తెలిపారు. సున్నితమైన అంశాలపై ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన బి వెంకటేశ్వరరావు విజయవాడకు బదిలీ కాగా తాను అమలాపురం నుండి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. సర్కిల్ పరిధిలో సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు.

అంగన్వాడీలను నిర్బంధించిన పోలీసులు

కైకలూరు, మేజర్న్యూస్ : గత కొద్ది రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మా న్యాయమైన కోరికలు పరిష్కరించాలంటూ ఆందోళన చేస్తున్న విషయం విధితమే.. ఈరోజు సీఎం కార్యాలయం దగ్గర ఆందోళన చేయడానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో కొంతమంది వర్కర్స్ ని అదుపులోకి తీసుకోగా మరి కొంతమందిని కాకినాడ కోనసీమ పశ్చిమగోదావరి ఏలూరు జిల్లాల నుండి దాదాపుగా వెయ్యి మందిని, అంగన్వాడి వర్కర్స్ ను ఆర్టీసీ బస్సులు ద్వారా కైకలూరులోని సిఎన్ఆర్ గార్డెన్ కు తరలించారు. వారిని గార్డెన్ లో నిర్బంధించి చుట్టూ ఉన్న గేట్లను మూసివేశారు . అక్కడ కొంత మేరకు ఉద్రుత పరిస్థితి నెలకొంది. పోలీసులు మీడియా వ్యక్తుల్ని కూడా లోపలికి అనుమతి ంచకపోవడం గమనార్హం.. తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి మద్దతు తెలుపుతూ అంగన్వాడీలు కు త్రాగునీరు ఆహారం అందించారు. అలాగే జనసేన సమన్వయం కర్త బివి రావు కూడా వారికి సంఘీభావం తెలిపారు. అంగన్వాడి వర్కర్ ఆమె పర్సు పోవడంతో ఆమె వెళ్లడానికి దారి ఖర్చులకు కొంత ఆర్థిక సాయాన్ని బి వి రావు అందించారు

24 నుండి 29 వరకు నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం - ఆంధ్ర పోటీలు

జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి

ఏలూరు,మేజర్న్యూస్: జిల్లాలోని 7 నియోజకవర్గ స్థాయిలో 24 నుండి 29 వరకుఆడుదాం-ఆంధ్ర క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. సోమవారం గోదావరి సమావేశ మందిరంలో ఉదయం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి ఆటలపోటీలు నిర్వహించడం జరిగిందని అదేవిధంగా ఈ నెల 24 నుండి 29 వరకు నియోజకవర్గ స్థాయి ఆడుదాం-ఆంధ్ర క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని వారి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దీనికి సంబంధించిన క్రీడాకారుల సామాగ్రి, క్రీడల్లో పాల్గొనే వారికి భోజనం, వసతి, రవాణా ఏర్పాట్లను ప్రత్యేకాధికారులు పర్యవేక్షించుకోవాలన్నారు. ఆదేశించారు. ఆటల పోటీలకు సంబంధించిన ఫార్ములను నియోజకవర్గ స్థాయిలో ఉన్న కోచ్‌లను సంప్రదించి వారి నుండి తీసుకోవాల న్నారు. నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలకు ప్రత్యేక అధికారు లుగా పోలవరం నియోజకవర్గానికి పివో ఐటిడిఏ సూర్యతేజ, నూజివీడుకు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ , చింతలపూడికి డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఉంగుటూరు కు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, దెందులూరుకు డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ఏలూరుకు హౌసింగ్ పిడి కె.వి.ఎస్.ఆర్. రవికుమార్, నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఆటలు పోటీలలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులు కృషి చేసి విజయవంతం చేయాలన్నారు. దీనికి సంబంధించిన రోజువారీ నివేదికను ఫొటోతో సహా అప్‌లోడ్ చేయించాలని మైదానాలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు. సమావేశంలో పివో ఐటిడిఏ సూర్యతేజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టం శ్రీపూజ,డిఆర్ఓఎం. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఎన్ఎస్‌కెఖాజావలి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు వెబ్ సైట్‌లో పొందుపరచాలి

- సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై జెసి లావణ్యవేణి ఆదేశం

ఏలూరు,మేజర్ న్యూస్: భారత ఎన్నికల కమీషన్ సూచనల మేరకు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను ఎన్నికల కమీషన్ రూపొందించిన వెబ్ సైట్‌లో పొందుపరచాలని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. సోమవారం గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచనలమేరకు రాబోయే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో విధులు విర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను ఎన్నికల కమీషన్ రూపొందించిన వెబ్ సైట్‌లో పొందుపరచాలని తెలిపారు. దీనికి సంబంధించిన పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిష్టం గురించి సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.

ఉద్యోగస్తుల డేటా వివరాలలో ఎటువంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన సమాచారం పొందుపరచాలని, ఫిబ్రవరి నెలాఖరునాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పివో ఐటిడిఏ సూర్యతేజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు,ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల అమలు తీరు పరిశీలన

భీమవరం,మేజర్ న్యూస్ :జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రాష్ట్ర నోడల్ అధికారి జె .విజయలక్ష్మి సోమవారం అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. అత్తిలి పిహెచ్‌సి పరిధిలోని అత్తిలి -2 వై యస్ ఆర్ కేంద్రాన్ని సందర్శించి, ఆరోగ్యశ్రీ,ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ తీరును పర్యవేక్షించారు.వైఎస్ఆర్ కంటివెలుగు పథకం లబ్దిదారులకు కళ్లజోళ్లు పంపిణీచేశారు తదనంతరం కాళ్ళ బొండాడపేట వైయస్ఆర్ కేంద్రాన్ని సందర్శించారు.జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలోని లబ్దిదారులను పరామర్శించారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ గురించి ఆరాతీసారు.జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిర్వహణ పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి, ఉమామహేశ్వర రావు, జిల్లా వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి కిరణ్,ఎన్‌హెచ్ఎం,డిపిఒ సురేష్,అత్తిలి పిహెచ్‌సి వైద్యాధికారి,సిబ్బంది, అత్తిలి మండల అమిల్ జమహ్, కాళ్ళ వైద్యాధికారి గులాబ్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన వివిధ పార్టీలకు చెందిన 100 మంది

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి అధినేత మరియు బొలిశెట్టి శ్రీనివాస్ సేవా కార్యక్రమాలు మెచ్చి స్థానిక 21వ వార్డు కొబ్బరి తోట నందు పిడుగు రామ్మోహన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా సుమారు 100 మందికి పైగా మహిళలకు మరియు యువతకు జనసేన కండువా వేసి సగౌరవంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

తిరుపతిలో శ్రీవారిని దర్శించుకున్న అప్సడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురామ్

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ (క్యాబినెట్ హోదా) వడ్డీ రఘురాం నాయుడు ఈరోజు సోమవారం తిరుపతిలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సతి సమేతంగా దర్శించుకున్నారు. తనకు ఇటీవల క్యాబినెట్ హోదా కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ గా మరల రెండోసారి తన పదవిని పొడిగించారని అలాగే ఇటీవల తనకు క్యాబినెట్ ర్యాంక్ హోదాను కల్పించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ, అలాగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి మెండుగా ఉండాలని కోరుకున్నట్లుగా తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆక్వా రైతులు అందరూ కూడా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లుగా వెల్లడించారు. ఇప్పటివరకు ఆక్వా రైతులకు ఉన్న సమస్యలను ఎన్నో పరిష్కరించడం

జరిగిందన్నారు. ఇంకా వారికి ఏమైనా సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తారని అన్నారు. ఆక్వా రంగానికి, ఆక్వా రైతులకు సేవ చేసుకునే అదృష్టం తనకు కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కృషి ప్రతి ఒక్క ఆక్వా రైతుకు చెందుతుందని వడ్డీ రఘురామ్ తెలిపారు.

జగన్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

ఏలూరు టిడిపి ఇన్చార్జ్ బడేటి చంటి

ఏలూరు,మేజర్న్యూస్: రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియంత పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళనలో భాగంగా అంగన్‌వాడీలు విజయవాడలో సీఎం ఇల్లు ముట్టడికి పిలుపునివ్వడంతో పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేశారు. వారిని వేర్వేరు ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలకు అఖిల పక్ష నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి మాట్లాడుతూ 42 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు ఆందోళన చేస్తుంటే సైకో సీఎం జగన్మోహన్ రెడ్డికి కనీసం కనికరం లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. విధుల్లో చేరకుంటే ఉద్యోగాల్లోనుంచి తొలగిస్తామని భయపెట్టడం దారుణమన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మా ప్రయోగం, షోకాజ్ నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వెంటనే అంగన్‌వాడీల నాయకులను చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని బడేటి చంటి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రవి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జనసేన ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అఖిలపక్ష నాయకులు 2టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి అక్కడ ఉన్న అంగన్‌వాడీలను పరామర్శించారు.

పట్టణంలో తుది ఓటర్ల జాబితా ఏర్పాటు

నర్సాపురం, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము, విజయవాడ వారి ఆదేశముల ననుసరించి సాధారణ ఎన్నికలకు స%శీ%బ%శీ%ధించి ఫైనల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ పురపాలక సంఘం నోటీసు బోర్డు నందు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు.పట్టణము నకు స%శీ%బ%శీ%ధించి 41 పోలింగ్ స్టేషన్ లలో బూత్ లెవెల్ ఆఫీసర్లు అందరూ ఓటరు జాబితా పబ్లికేషన్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మునిసిపల్ ఆఫీస్, 41 పోలింగ్ స్టేషన్ లలో నోటీసు బోర్డుల నందు ఓటరు జాబితా ను ప్రజల సౌకర్యార్థం ఉంచినట్లు కమిషనర్ తెలిపారు.

ఉచిత వైద్య సేవలు అందరూ వినియోగించుకోవాలి

పెదవేగి, మేజర్ న్యూస్:ఏలూరు పరిసర గ్రామాల ప్రజలు సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో ఉచితంగా అందిస్తున్న వైద్య సదుపాయాలు అందరూ వినియోగించుకోవాలి అని కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ అన్నారు. సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో సోమవారం ప్రపంచ కృత్రిమ దంతాల దినోత్సవాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రోస్తోటేటిక్స్ విభాగంవారు ఘనంగా నిర్వహించారు. ఈరోజు నుంచి ఈ నెల 31వ తేదీ వరకు కృత్రిమ దంతాల అమర్చుట, పూర్తి పళ్ళ సెట్స్ ,కృత్రిమ పాక్షిక పళ్ళ క్యాప్, పింగాణి క్యాప్స్, జర్కోనియా క్యాప్స్, ఇంప్లాంటేషన్ క్యాప్ ,చిరునవ్వు పునరావసం మరియు పూర్తి చిరునవ్వు పునరావాసం కృత్రిమ దంతాల యొక్క విభాగానికి సంబంధించిన చికిత్సను ఉచితంగా చేస్తారని కృత్రిమ విభాగాల హెచ్ ఓ డి డాక్టర్ కే సీతారాం ప్రసాద్ తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ మరియు సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ డిపార్ట్మెంట్ విభాగం వారిని అభినందించినారు. కరస్పాండెంట్ జి మోజస్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఏలూరు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాల్సిందిగా

సూచించారు. జాతీయ కృత్రిమ దినోత్సవ సందర్భముగా కళాశాలలోని విద్యార్థులకు ముగ్గుల పోటీలను, క్విజ్ నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. స్లేవరాజు, కృత్రమ దంతాలఅమరిక అధ్యాప కుల విభాగం వారు ,కళాశాల మిగిలిన హెచ్వోడిస్ ,టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు మేలు

రామనామంతో దద్దరిల్లిన పాలకొల్లు పట్టణం భారీ ర్యాలీ

పాలకొల్లు, మేజర్ న్యూస్: అయోధ్య రామ్ లల్లా విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా స్థానిక బుధవారపు వీధి రామాలయం , మారుతి సెంటర్ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు రావూరి సుధ పాల్గొన్నారు.స్థానిక మారుతి సెంటర్ రామాలయం వద్ద డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రతిష్ట లైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనఉతరం పల్లకి సేవ , ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రావూరి సుధ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగాఉన్న ప్రతి హిందువు గర్వపడాల్సిన రోజు అని అన్నారు.ఐదు వందల సంవత్సరాల పోరాట ఫలితామని,రామ్ లల్లా విగ్రహ ప్రతిష్టపన చూడటం మన జన్మ ధన్యమని అన్నారు.

దేశ వ్యాప్తంగా ప్రతి చోట జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయని అన్నారు.యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.రామాలయం కమిటీని అభినందించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ బందువులందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని, విపక్షలు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భహిష్కరించడం ద్వారా ప్రజలకు వారి కపట బుద్ధి తెలుసుకున్నారని అన్నారు. మెయిన్ రోడ్ లో శివాజీ జ్యువెలర్స్ వద్ద అధినేత దేవకర్ సతీష్ కుమార్, దేవకర్ విక్కీ కుటుంబ సభ్యులు భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో వేరుకొండ దుర్గాప్రసాద్, మల్లవోలు సురేష్,చేగొండి బాబీ,కూనపరెడ్డి సుధీర్,కర్రా నానీ, మండేల ఫణి తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర రామాలయాలు సందర్శన శోభాయాత్ర

పెనుమంట్ర, మేజర్ న్యూస్ : పెనుమంట్రలో సోమవారం ఉదయం 8 గంకు అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా పెనుమంట్ర గ్రామంలో పల్లపు వీధి ఆంజనేయస్వామి ఆలయం వద్దనుండి పెనుమంట్ర లో ఉన్న అన్ని రామాలయాలు సందర్శన శోభాయాత్ర నిర్వహించ బడింది అని తేతలి సుధీర్ రెడ్డి అన్నారు, పెనుమంట్ర నుండి బ్రాహ్మణ చెరువు వరకు అన్ని ఆలయాల సందర్శన జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో సుమారుగా 600 మంది మహిళలు, పురుషులు, చిన్నపిల్లలు పాల్గొన్నారు, గోస్తనీ నది దగ్గర ఉన్న పాత రామాలయం లో పూజాక్షింతలతో ఆశీర్వాదం తరువాత అన్న సమారాధన జరుపబడింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సుమారుగా 1200 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని, పల్లపు వీధి ఆంజనేయ స్వామి యూత్, పెంకుటిల్లు రామాలయం యూత్, పూసల రామాలయం యూత్ తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో, కొవ్వూరి, మోహన్ రెడ్డి నల్లమిల్లి రామిరెడ్డి, తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, తేతలి హరి ప్రసాద్ రెడ్డి, సత్తి, చిరంజీవి రెడ్డి, కోణాల గణేష్ రెడ్డి, తేతలి ప్రసాద్ రెడ్డి, నల్లిమిల్లి గణపతి రెడ్డి, కొవ్వూరి కనకిరెడ్డి, ఎన్. ఆదినారాయణ, జంపన శ్రీనివాసరాజు, సింగపూర్ రాము, పెరమంట గ్రామానికి చెందిన యువత యువకులు పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున దిగ్విజయం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి తేతలి సుధీర్ రెడ్డి ప్రతేక అభినందనలు తెలిపారు.

నెరవేరిన 500 సంవత్సరాల కల

కొయ్యలగూడెంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న రామ భక్తులు

బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు
బొల్లిన నిర్మల కిషోర్ సారధ్యం

కొయ్యలగూడెం, మేజర్ న్యూస్:అయోధ్యలోని రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కొయ్యలగూడెం మండల కేంద్రంలో రామభక్తులు జైశ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర నిర్వహించారు. 500 సంవత్సరాల రామ మందిర నిర్మాణం అయోధ్యలో నేటి బిజెపి ప్రభుత్వంతో సహకారం అయిందని అందుకు ప్రధానమంత్రి మోడీ, సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ పేర్కొన్నారు గ్రామంలోని అన్ని రామాలయాలు వద్దకు రాముడిని పల్లకిలో ఊరేగిస్తూ మేళతాళాలతో టపాసులు కాల్చుకుంటూ హరే రామ కీర్తనలతో నృత్యాలు చేసుకుంటూ శోభాయాత్ర జరిగింది సరిగ్గా 12 గంటల సమయానికి అయోధ్యలోని రాముని ప్రాణ ప్రతిష్ట చేసే సమయానికి శోభాయాత్ర ముగింపు చేసి గ్రామంలోని కొల్లూరి రవి ఇంటి వద్ద

ఏర్పాటుచేసిన స్క్రీన్ వద్ద ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు తిలకించారు 500 సంవత్సరాల నాటికల నెరవారడంతో భక్తులు మిఠాయిలు పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బొమ్మ బాబు కట్టా సత్యనారాయణ మోడియం శ్రీనివాస్ కోమటి ప్రసాద్ చోడిశెట్టి నాగు మటపర్తి సత్యనారాయణ చిటికిన రమేష్ వీరవరపు నివాస్ బెల్లాన శ్రీను రౌతు శ్రీను కరోతు నారాయణరావు గంటా లక్ష్మణరావు శరణవ బవ ఎలక్ట్రానిక్స్ బ వర్ లాల్ జి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా లయన్స్ జోన్ సోషల్ కార్యక్రమం

ఏలూరు, మేజర్ న్యూస్: లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా రీజియన్ జోన్ పర్సన్ చైర్ పర్సన్ కడియాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో జోన్ సోషల్ కార్యక్రమం చోదిమెళ్ళ గ్రామంలో ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు, విశిష్ట అతిథిగా బడేటి రాధాకృష్ణ పాల్గొని లయన్స్ క్లబ్ లో చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో జింగిల్ బెల్స్ పాఠశాల విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లా లయన్స్ నాయకులు .వివిధ లయన్స్ క్లబ్ల కు చెందిన సభ్యులు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రిలియంట్ టాలెంట్ టెస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు,మేజర్ న్యూస్ :ఏలూరులో స్థానిక హోటల్ ఆర్ఆర్ పేటలో ఉన్న గ్రాండ్ ఆర్యరోడ్‌లో గల శ్రీ వైష్ణవి జూనియర్ క కళాశాల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు బ్రిలియంట్ టాలెంట్ టెస్ట్ ఈనెల 28వ తేదీ ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు వైష్ణవి కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడుతుందని ఈ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తర్వులైన వారికి ఒకటవ బహుమతి రెండవ బహుమతి మూడవ బహుమతి కింద విభజించి వారికి విద్యార్థులకు ప్రోత్సాహకారంగా వారికి కొంత మొత్తంలో నగదు బహుమతిగా ఇవ్వబడుతుందని తెలిపారు. 30 రూపాయల నగదు చెల్లించి విద్యార్థి యొక్క పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆఖరి తేదీ ఈనెల 25 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రతి విద్యార్థులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని శ్రీవైష్ణవి జూనియర్ కాలేజ్ యాజమాన్యం తెలిపారు.